


పెద్దవంగరలో బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పరగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులను ఆహ్వానిస్తున్న మంత్రి ఎర్రబెల్లి, ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు



తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి

# ఊరూరా బీఆర్ఎస్

- ప్రచారంలో జోరు పెంచిన గులాబీ పార్టీ అభ్యర్థులు
- నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు
- మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ.. ఇతర పార్టీల వారిని చేర్చుకుంటూ..
- తమదైన శైలిలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్, అక్టోబర్ 19: బీఆర్ఎస్ పార్టీకి ఊరూరా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గులాబీ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీల వారిని గులాబీ గూటికి చేర్చుకుంటూ.. మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులు తమదైన శైలిలో దూసుకెళ్తున్నారు. మరోసారి తమను ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అదేవిధంగా ఉప్పరగూడెం, వడ్డేకొత్తపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పారు. కాజీపేటలో చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ ప్రచారం చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన సమక్షంలో 500 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు పార్టీలో చేరారు. తరిగొప్పుల మండలంలోని సోలిపురం పోచమ్మ తల్లిని దర్శించుకొని, అక్కడి నుంచి సోలిపురం, పోతారం, అక్కరాజుపల్లి, మర్యాపురం, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ 36 వార్డులకు బూత్ కమిటీలను నియమించి, వారికి దిశానిర్దేశం చేశారు. మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మండ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారిని స్వాగతించారు. నర్సంపేటలోని పార్టీ క్లస్టర్ బాధ్యులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. 12, 23 వార్డుల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 58 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారిని ఆహ్వానించారు. గీసుగొండ మండలం నందనాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ యూత్, యువజన సంఘాల నాయకులు గులాబీ గూటికి చేరగా, పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు. ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువ నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మామునూరులో 43వ డివిజన్ కార్యకర్తలు, నాయకులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ సమావేశమై, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలని సూచించారు. గణపురం మండలం చెల్పూర్‌లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కార్యకర్తలతో సమావేశమై, అనంతరం వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. వెంకటా పూర్‌లో ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న సూరారంలోని వివిధ పార్టీల నాయకులు



మామునూరులోని 43వ డివిజన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



నర్సంపేటలోని 23వ వార్డులో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



కాజీపేటలో ప్రచారం చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు



మహబూబాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారితో కలిసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



ములుగులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి




భద్రకాళీ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

# అభయమివ్వు తల్లీ..

## ఐదో రోజుకు శరన్నవరాత్రులు

- వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు
- లలిత మహా త్రిపుర సుందరీదేవిగా భద్రకాళి
- హనుమద్గిరి, కాళేశ్వరంలో స్కందమాతగా అలంకరణ

వరంగల్/హనుమకొండ/ కాళేశ్వరం, అక్టోబర్ 19 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండవగా కొనసాగుతున్నాయి. గురువారం ఐదో రోజుకు చేరగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయంలో అమ్మవారిని లలిత మహా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం శేష వాహన సేవపై ఊరేగించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. భద్రకాళీ మాతను దర్శించుకునేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ కమిషనర్ విశాలీ దయాళ్, రీజినల్ పీఎఫ్ కమిషనర్ ప్రణీత్ జోషి, రవికుమార్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఈవో శేషు భారతి వారికి అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదాలను అందచేశారు. ఎంజీఎం సెంటర్‌లో ఉన్న రాజరాజేశ్వరీ ఆలయంలో అమ్మవారు లలితాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.



లలితా మహా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భద్రకాళీ అమ్మవారు



లలితాదేవీ అలంకారంలో రాజరాజేశ్వరీ దేవి

### కాళేశ్వరంలో..

కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి దేవస్థాన అనుబంధ పార్వతి, మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో అమ్మవార్లు స్కందమాతగా దర్శనమిచ్చారు. ఉదయం గణపతి, లలితార్చన పూజలు, ఉదయం 6 గంటలకు పంచమి విశేష పూజ, 9గంటల నుంచి 11 గంటల వరకు గణపతి, నవగ్రహ, రుద్ర పంచసూక్త హోమం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర చండీహోమం జరుగగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నేడు కాత్యాయనీ మాత అలంకారం చేయనున్నట్లు అర్చకుడు కృష్ణమూర్తి శర్మ తెలిపారు.



కాళేశ్వరంలో స్కంద మాత అలంకరణలో పార్వతీదేవి



లక్ష పుష్పార్చన అనంతరం పద్మాక్షి అమ్మవారు

### స్కందమాతగా పద్మాక్షి..

హనుమకొండ పద్మాక్షి కాలనీలోని హనుమద్గిరి పద్మాక్షి ఆలయంలో అమ్మవారు స్కంద మాత (ఉపాంగ లలిత) అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించి లక్ష పుష్పార్చన చేసినట్లు అర్చకుడు నాగిళ్ల శంకర్ శర్మ, వేద పండితుడు నాగిళ్ల షణ్ముక పద్మనాభ అవధాని తెలిపారు.




### చెప్పుకోండి

1. సాంబార్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉన్నది?
2. ఉర్దూ కాకుండా మిగిలిన భారతీయ భాషలకు మూల లిపి ఏది?
3. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు ఎవరు?

Little Miss Muffet
Sat on a tuffet,
Eating her curds and whey;
Along came a spider,
Who sat down beside her
And frightened Miss
Muffet away



### పదసృష్టి

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Hotel
Ex : Hot

# చేసిన సాయం

కథ

**సీతాపురం నివాసి** ధర్మయ్య వడ్డీవ్యాపారం చేస్తుంటాడు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డబ్బు అవసరం ఏర్పడినప్పుడు.. ఏదైనా వస్తువును ధర్మయ్య దగ్గర తనఖా పెట్టి, అప్పు తెచ్చుకుంటారు. పక్క గ్రామం పార్వతీపురంలోనూ రామయ్య అనే వ్యాపారి ఉండేవాడు. అతను బాగా డబ్బున్న వ్యక్తి. పది ఎకరాల భూమి కూడా ఉంది. అతను కూడా అవసరమైన వారికి వడ్డీ లేకుండానే చిన్నమొత్తంలో అప్పులు ఇస్తుంటాడు. అయితే.. రామయ్యకు ఒక చెడ్డ గుణం ఉంది. 'ఫలానా వారికి అవసరమైతే.. డబ్బులు ఇచ్చాను!' అంటూ, కనిపించిన వారికల్లా గొప్పగా చెప్పుకొనేవాడు. తన మిత్రుడైన చంద్రయ్య ఒక రోజు రామయ్య ఇంటికి వచ్చాడు.

''రామయ్యా! ఈ మండలం మొత్తం నీ పేరు మార్మోగుతున్నది! అవసరం ఉన్న వారికి వడ్డీలేకుండానే డబ్బులు ఇస్తున్నావట?'' అన్నాడు. ''అవును మరి. సీతాపురం ధర్మయ్యలా నేను వడ్డీ వ్యాపారం చేయడం లేదు కదా! అతను వడ్డీ వ్యాపారంలో బాగా సంపాదిస్తున్నాడని అందరూ చెప్పుకొంటుంటారు. అలాగే, ఏదైనా వస్తువును తనఖా పెట్టుకోనిదే నయా పైసా కూడా ఇవ్వడట కదా!?'' అన్నాడు రామయ్య. ''ఆయన గురించి తెలియని వారు అలాగే అనుకుంటారు. నిజానికి ధర్మయ్య వస్తువులను తాకట్టు పెట్టుకుని ధనం సహాయం చేసేది.. తీసుకున్న వాళ్లు ఎగ్గొట్టకుండా ఉండటానికే! అసలుతోపాటు వడ్డీ ముట్టిన తరువాత.. అప్పు తీసుకున్నవారి ఇంట్లో ఏదైనా వేడుక జరిగితే, ధర్మయ్య తప్పక హాజరవుతాడు. వారివద్ద తీసుకున్న వడ్డీ డబ్బు మొత్తాన్నీ, తిరిగి వారికే కానుకగా ఇస్తుంటాడు'' అంటూ ధర్మయ్య మంచితనం గురించి అసలు విషయం చెప్పాడు చంద్రయ్య.

''అయ్యో! ఈ విషయం నాకు తెలియదు'' అన్నాడు రామయ్య. ''ధర్మయ్య చేస్తున్న సాయం మూడో కంటికి తెలియదు. నువ్వు కూడా ప్రజలను అవసరానికి ఆర్థికంగా ఆదుకున్నా.. గొప్పగా ఊరంతా ప్రచారం చేసుకుంటున్నావు. ఇది మంచి పద్ధతి కాదు!'' అంటూ చంద్రయ్య హితవు చెప్పాడు. ''చంద్రయ్యా! నా తప్పు తెలుసుకున్నాను. ఇక మీదట ఎప్పుడూ అలా చేయను'' అన్నాడు రామయ్య.

నీతి : కుడి చేతితో చేసిన సాయం ఎడమ చేతికి కూడా తెలియకూడదు.




● యు.విజయశేఖర రెడ్డి

జవాబులు : 1. రాజస్థాన్, 2. బ్రాహ్మి, 3. రవీంద్రనాథ్ ఠాగూర్
పదసృష్టి : NURSE, ORANGE

### పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి






జి. వినయ్, హవేలీ ఘనపూర్



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com



### జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి

